# పాకశాస్త్ర ప్రావీణ్యుడు చెఫ్ శివనాగ్...



కృష్ణాజిల్లా, మహిత ప్రతినిధి, సెప్టెంబర్ 08:
మనకున్న 64 కళలలో పాకశాస్త్రానికున్న ప్రాధాన్యత ఇతర కళలు తక్కువే అనడంలో అతిశయోక్తి లేదనిచెప్పవచ్చు. అంతటి ప్రాధాన్యత గల పాకశాస్త్రంలో ప్రావీణ్యం సంపాదించాలంటే అంత సులువైన పనేమీ కాదు. ఎంతో శ్రద్ధ ఉన్నప్పుడు మాత్రమే సాధ్యమవుతుంది. వంటలు వహ్వా అనిపించుకోవాలంటే ఎంతో నేర్పు,ఓర్పు కావాలి. పాకశాస్త్ర ప్రవీణ్యులకు దేశవిదేశాల్లో మంచి ఆదరణ లభిస్తోంది. దీంతో యువత ఆ దిశగా మొగ్గుచూపుతున్నారు. కార్పొరేట్ లైఫ్, సంపాదనా శక్తి పెరగడం, డబ్బు ఖర్చుకి ఏమాత్రం వెనుకడని వారి సంఖ్య నానాటికీ పెరుగుతోంది. దింతో ఈ కళకు ప్రపంచవ్యాప్తంగా ఆదరణ లభిస్తోంది. అందులోనూ ఆతిథ్యం, పర్యాటక రంగాల్లో విపరీతమైన పెట్టుబడులు వస్తున్నాయి.కోటి విద్యలు కూటి కొరకే అన్న చందంగా.. సహజంగా జనం భోజనప్రియులు.ఆహా ఏమి రుచి అనే విధంగా విభిన్న వంటకాలను మధురంగా వండడంలో చేయి తిరిగిన దిట్టగా రానిస్తున్నాడు కృష్ణా జిల్లా ఉయ్యూరు కి చెందిన చొప్పరపు శివనాగ్. ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ చేసిన శివనాగ్ పాకశాస్త్రం పై ఉన్న మక్కువతో హెూటల్ మేనేజ్మెంట్ లో పీజీ చేశారు. విదేశాల్లో మంచి అవకాశాలు రావడంతో పాటు విదేశీయుల వంటలలో సైతం మరిన్ని మెళకువలు నేర్చుకోవచ్చని మకాం మర్చి అక్కడ మంచి పేరు తెచ్చుకున్నాడు. ప్రపంచవ్యాప్తంగా అన్ని దేశాలకు సంబంధించిన వంటలు నేర్చుకోవడంతో పాటు తాను నిత్యం



ప్రత్యేకంగా అనేక కొత్త కొత్త ప్రయోగాలు చేసి అందరినీ ఆకర్షస్తున్నారు. ఎప్పటికే 230 వరకు కొత్త వంటలను కనిపెట్టిన శివనాగ్ తాను హెూటల్ మేనేజ్మెంట్ లో చేరిన దగ్గరనుండి ఇప్పటివరకు ఏడు వందలకు పైగా రకాల వంటలను చేయడం జరిగిందన్నారు.తాను నేర్చుకున్న వంటలను ప్రపంచానికి పరిచయం చేయాలనే సదుద్దేశంతో సోషల్ మీడియాని వేదికగా చేసుకున్నారు. ఎప్పటికప్పుడు సరికొత్త ప్రయోగాలు చేసి పాకశాస్త్రంలో విదేశాల్లో మంచి పేరు సంపాదించారు.కరోనా కి ముందు భారత్ కు వచ్చిన చొప్పరపు శివనాగ్ కరోనా కారణంగా లాక్ డౌన్ విధించడంతో ఇక్కడే ఉండిపోవాల్సివచ్చింది. ఆ సమయంలో సోషల్ మీడియా నివేదికగా మలచుకున్న చెఫ్ శివనాగ్ పేర యూట్యూబ్ ద్వారా దేశవిదేశాలలో తాను నేర్చుకున్న వంటలతో పాటు కిచిన్ ను ప్రయోగశాలగా మార్చుకుని తాను కనిపెట్టిన అనేక కొత్త రకాల వంటలను ప్రపంచానికి పరిచయం చేశారు. ఆ బ్లాగర్ కు ఒకసారి వెళ్లారంటే ఎన్నెన్నో వంటకాలను సరికొత్త రుచులతో ప్రయోగాలు చేయవచ్చు. అవుత్సాహికులు అనుకరించవచ్చు. అద్భుతమైన రుచులను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేస్తున్నారు యూట్యూబ్ ద్వారా చెఫ్ శివనాగ్ పేరున ప్రసారమౌతున్న మధురమైన వంటకాలకు మంచి ఆదరణ లభిస్తుంది. అందం, అభినయం, మంచి చతురత ఉన్న శివనాగ్ ప్రసారం చేస్తున్న కార్యక్రమాలకు అనతికాలంలోనే 20 వేల మందికి పైగా సబ్స్క్రయిబర్స్ ఉన్నారు.



ఫుడ్ విషయంలో యువత అనేక వెరైటీస్ కు ప్రాధాన్యతనిస్తున్నారు. కచప్స్, ప్లాటర్స్, ఎన్నో రకాల ఫ్రైస్, ఎన్నో రకాల బిర్యానీలు, సౌత్,నార్త్,ఈస్ట్,వెస్ట్ ఇండో, చైనా మొగలాయి,వంటల్లో ఎన్ని వెరైటీలు ఉన్నాయో అన్నింటితో పాటు కొత్త కొత్త వంటలు కనిపెట్టి యూట్యూబ్ ద్వారా ప్రచారం చేస్తున్నారు. వంటలపై విస్తారమైన జ్ఞానాన్ని కలిగిన శివనాగ్ మధురమైన రుచులను భోజన ప్రియులకు పరిచయం చేస్తున్నారు. వాహ్వా అంటూ ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంటున్నారు.
అభిరుచికి అనుగుణంగా ఉపాధి ఎంచుకుంటే జీవితంలో మంచి ఫలితాలు పొందవచ్చు అని నేటితరం యువతకు సూచన చేస్తున్నారు శివనాగ్.

# కాపు కార్పొరేషన్ నిధులు వెంటనే విడుదల చేయాలి...

## రాష్ట్ర కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళు సుబ్రమణ్యం

విజయవాడ, మహిత ప్రతినిధి, సెప్టెంబర్ 08:
కాపు కార్పొరేషన్ కు ప్రభుత్వం వెంటనే నిధులు విడుదల చేయాలని రాష్ట్ర కాపునాడు డిమాండ్ చేసింది. ఈ మేరకు విజయవాడ గాంధీ నగర్ లోని కాపునాడు కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన రాష్ట్ర కాపునాడు కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేశారు. కాపునాడు జాతీయ అధ్యక్షులు గాళ్ళ సుబ్రమణ్యం అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కాపుల అభ్యున్నతికి చేపట్టవలసిన పలు అంశాలపై రాష్ట్ర కాపునాడు తీర్మానం చేసింది. ప్రభుత్వం తక్షణం కాపు కార్పొరేషన్ కి నిధులు విడుదల చేయాలని, గత ప్రభుత్వ కేటాయించిన నిధుల బకాయిలతోపాటు ప్రస్తుత ప్రభుత్వం ప్రకటించిన నిధులను తక్షణమే విడుదల చేయాలని డిమేండ్ చేస్తూ రాష్ట్ర కాపునాడు తీర్మానం చేసింది. విదేశీ విద్యకు సంబంధించి బకాయిలు విడుదల చేయాలని, కాపు యువత అభ్యున్నతికి దోహదపడే విదేశీ విద్య దీవెన కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధాతో కొనసాగించాలని, ఇతర సంక్షేమ కార్యక్రమాలను సైతం అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ కాపునాడు తీర్మానం చేసింది. రాయలసీమ బలిజ – కాపులకు అభివృద్ధికి తిరుపతి కేంద్రంగా కాపు కార్పొరేషన్ ప్రాంతీయ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని, తద్వారా ఆ ప్రాంత బలిజ– కాపులకు మేలు చేకూరుతుందని అభిప్రాయం కాపునాడు వ్యక్తం చేసింది. ఇటీవల ఇటీవల కాపునాడు లీగల్ సెల్ కు రాజీనామా చేసిన ప్రముఖ న్యాయవాది బడే రాఘవరావు రాజీనామాను కాపునాడు తిరస్కరించడంతోటు అదే పదవిలో వారు కొనసాగి కాపుల అభ్యున్నతికి కృషి చేయాలని కాపునాడు కోరిందిఈ సమావేశంలో ముందుగా ఇటీవల కాపు కార్పొరేషన్ చైర్మన్ నియమితులైన అడపా శేషు కు కాపునాడు అభినందనలు తెలిపింది.



చరిత్ర పరిశోధకులు చెల్లి గట్టు శ్రీకాంత్ కుమార్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరైన ఈ సమావేశంలో కాపునాడు రాష్ట్ర ఉపాధ్యక్షులు ద్వారపు అజిత్ కుమార్,తోట ఆంజనేయులు, చలమలశెట్టి సురేంద్రబాబు, ఎస్ శ్రీరామ్, కాపునాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లొడ్డింగి నరసింహులు, రాష్ట్ర కార్యదర్శులు ఆకుల తిరుమల రావు, బి. సుబ్బారావు, విజయవాడ నగర కాపునాడు అధ్యక్షులు కేతినేడి భాస్కర్ కుమార్, కాపునాడు కార్యాలయ కార్యదర్శి నాదెళ్ళ మహాలక్ష్మి దుర్గ,జోనల్ అధ్యక్షులు లంకా త్రిలోక్ కుమార్, కె.వి. రామారావు,కల్లి పరమశివ, కే. జగన్నాథం, గాజుల గోపి, ఇతర కార్యవర్గం పాల్గొన్నారు.ఈ సమావేశంలో కాపుల అభ్యున్నతికి చేపట్టాల్సిన అంశాలపై పలు సూచనలు చేశారు.

# నాడు ఎంచారు..నేడు పెంచారు...

## జనసేన నాయకులు మండలి రాజేష్



విజయవాడ, మహిత ప్రతినిధి, సెప్టెంబర్ 08:
విద్యుత్ చార్జీలు పెంచడం పట్ల నాడు టీడీపీ పార్టీని ఎంచిన జగన్మోహన్ రెడ్డి నేడు అదే విధాన్నాని అనుసరించడం హాస్యాస్పదంగా ఉందని జనసేన జిల్లా నాయకులు మండలి రాజేష్ వైసీపి ప్రభుత్వాన్ని ఏద్దేవా చేశారు.
ఎవరో వాడిన విద్యుత్ కి మేమెందుకు బిల్లులు కట్టాలని నాడు ప్రశ్నించిన సీఎం జగన్మోహన్ రెడ్డి
నేడు అదే ట్రూ అప్ ఛార్జీలు జనం నెత్తిన వేసేందుకు సిద్ధమయ్యారన్నారు.
తాజా సర్దుబాటు ఛార్జీలపై ప్రజలకు సమాధానం చెప్పాలన్నారు.
యూనిట్ కి రూ. 1.23 పైసలు అదనపు వసూలు సంగతేంటి?
పరాజలకు సమాధానం సీఎెప్పాలాన్నారు.
అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్ని సార్లు కరెంటు ఛార్జీలు పెంచారో గుర్తు చేసుకోవాలన్నార్నుటీడీపీ కన్నా తక్కువ ధరకే కరెంటు కొంటున్నప్పటికీ ప్రజలపై ఈ భారమేమిటన్నారు.్నఎవరి జేబులు నింపడానికి ఈ బాదుడు తెలపలన్నారు.ప్రజలు కష్టాల్లో ఉన్నారన్న కనికరం కూడా లేకుండా అదనపు భారం మోపడానికి మనసెలా ఒప్పిందాన్నారు. రెండు నాలుకల ద్వారణి సరికాదన్నారు.జనం నిజస్వరూపం తెలుసుకుంటున్నారని,ప్రజా తిరుగుబాటుకు తప్పదాన్నారు.పజల పక్షాన జనసేన పార్టీ పోరాటం చేస్తుందన్నారువిజయవాడలో మీడియతో జనసేన జిల్లా నాయకులు మండలి రాజేష్ మాట్లాడుతూ సంక్షేమం.. సంక్షేమం అంటూ ప్రజల చెవిలో పువ్వులు పెట్టిన వైసీపీ ప్రభుత్వం, టాక్సులు, విద్యుత్ సుంకాల రూపంలో ప్రజల నుంచి అంతకంత వసూలు చేస్తోందని జనసేన పార్టీ కృష్ణా జిల్లా నాయకులు మండలి రాజేష్ పేర్కొన్నారు.ఈ ఆగస్టు నుంచి వచ్చే మార్చ్ వరకు 8 నెలల పాటు సర్దుబాటు ఛార్జీల రూపంలో రాష్ట్ర ప్రజలకు కరెంటు షాక్ ఇచ్చేందుకు ముఖ్యమంత్రి జసగన్మోహన్ రెడ్డి సిద్ధమయ్యారని ఆరోపించారు. ఈ నెల ఛార్జీలో యూనిట్ వాడకానికి అదనంగా వేసిన రూ. 1.27 పైసలుఛార్జీపై వైసీపీ నేతలు మీడియా ముఖంగా వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. బుధవారం విజయవాడలోని ఓ హెూటల్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ రాజేష్ మాట్లాడుతూ..
ఎవరో వాడిన కరెంటుకు మేము ఎందుకు బిల్లు కట్టాలి? ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సాక్షిగా ఈ మాట అడిగింది ఎవరో కాదు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి గారేనని, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ట్రూ అప్ ఛార్జీలను తీవ్రంగా వ్యతిరేకించిన ఆయన గారే ఇప్పుడు వసూళ్లకు పాల్పడడాన్ని ఏమనాలి. జనసేన పార్టీ పక్షాన ముఖ్యమంత్రి గారిని ప్రశ్నిస్తున్నామన్నారు.అప్పుడెప్పుడో అద్దెకు ఉన్న వారు వాడిన కరెంటుకు మేము ఎందుకు బిల్లులు కట్టాలి? ఈ ప్రశ్నకు వైసీపీ నేతలు సమాధానం చెప్పాలి. పాదయాత్రలో ముఖ్యమంత్రి గారు ప్రజలకు చేసిన బాసలు ఏమయ్యాయి. నాడు సర్దుబాటు ఛార్జీలను తప్పుబట్టిన మీరే నేడు సర్దుబాటు చేయడానికి ఎందుకు సిద్ధమయ్యారన్నారు. అధికారంలో లేకపోతే ఒకలా, అధికారంలోకి వచ్చాక మరోలా వ్యవహరిస్తారా? ఇది ప్రజల్ని వంచించడం కాదా? వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తీసుకున్న ఒక్క నిర్ణయం అయినా ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉందా? ఉంది అని ఆ పార్టీ నేతలు గుండెల మీద చెయ్యేసుకుని చెప్పగలరా? అధికారంలోకి రాగానే అద్భుతాలు చేసేస్తామన్నారు. ఒక్క ఛార్జ్ అమ్మా.. ఒక్క ఛాన్స్ అయ్యా అని ఓట్లు అడుక్కున్నారు. ఇప్పుడు ఓటు వేసిన ప్రజలకే నామం పెడుతున్నారు. మాటతప్పం.. మడమతిప్పం.. అంటే ఇదేనా.
రివర్స్ పానలో భాగంగా అధికారంలోకి వచ్చిన వెంటనే గత ప్రభుత్వ విద్యుత్ కొనుగోలు ఒప్పందాలన్నీ రద్దు చేశారు. భారీగా అవకతవకలు జరిగాయన్నారు. మేము తక్కువ ధరకు విద్యుత్ కొంటున్నామని చెప్పారు. తక్కువ ధరకే విద్యుత్ కొంటే.. మాటిమాటికీ ఛార్జీలు ఎందుకు పెంచుతున్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కరెంటు ఛార్జీల రూపంలోనే రూ. 10 వేల కోట్ల వరకు ప్రజల నెత్తిన భారం మోపారు. ఇప్పుడు రానున్న 8 నెలల కాలంలో మరో రూ.3,103 కోట్ల వసూళ్లకు రంగం సిద్ధం చేశారు. ఈ పెంచిన విద్యుత్ ఛార్జీలు ఎవరి జేబులు నింపడానికో చెప్పగలరా? అన్నారు. అప్పుల కోసం రాష్ట్రాన్ని అన్ని రకాలుగా తాకట్టు పెట్టేస్తారా?
ప్రజల నెత్తిన మోపడానికి సిద్ధమైన సర్దుబాటు ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలి. వైసీపీ నేతలు ఈ అదనపు వడ్డన గురించి వివరణ ఇవ్వాలి. వసూళ్లు చేయడం లేదు అంటే ఈ నెల బిల్లుల్లో వచ్చి ట్రూ అప్ కాలం సంగతి ఏంటో చెప్పాలి. అదనపు విద్యుత్ వసూళ్లు తగ్గించకుంటే జనసేన పార్టీ తరఫున ప్రజల పక్షన పోరాడుతాం. పార్టీ అధిష్టానం సూచన మేరకు అవసరం అయితే విద్యుత్ కార్యాలయాల ముట్టడించి నిరసన తెలుపుతాం. రహదారి ఉద్యామన్ని తలపించేలా మరో ఉద్యమానికి శ్రీ జగన్ రెడ్డి గారు మరియు ఆయన బృందం సిద్ధం కావాలి. ప్రజా సమస్యల పరిష్కారానికి జనసేన పార్టీ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. అతి త్వరలో ప్రజా తిరుగుబాటును ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు.

# కేంద్ర మంత్రి కుమార్తె వివాహ రిసేప్షన్ కి హాజరైన ఎంపి బాలశౌరి



న్యూఢిల్లీ, మహిత న్యూస్ నెట్వర్క్, సెప్టెంబర్ 08: కేంద్ర మంత్రి ఢిల్లీ లో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి కుమార్తె అర్పిత –హృషికేశ్ వివాహ రిసెప్షన్ ఢిల్లీలో బుధవారం వైభవంగా నిర్వహించారు.ఈ వేడుకకు మచిలీపట్నం ఎంపీ బాలశౌరి హాజరై నూతన దంపతులను ఆశీర్వాధించి శుభాకాంక్షలు తెలిపారు. పార్లమెంటరరీ వ్యవహారాలు, బొగ్గు మరియు గనుల శాఖా మంత్రి ప్రహ్లాద్ జోషి తన కుమార్తె వివాహ రిసెప్షన్ కు హజరైన ఎంపీ బాలశౌరి కి సాధరస్వాగతం పలికి సంతోషం వ్యక్తం చేశారు.

# మనస్తాపంతో వృద్ధురాలు ఆత్మహత్య



హనుమాన్ జెంక్షన్, మహిత విలేకరి, సెప్టెంబర్ 08:
ఈ నెల రెండో తేదీన హనుమాన్ జంక్షన్ లో ఛైన్ స్నాచింగ్ కు గురైన వెంకటసుబ్బరత్నం అనే వృద్ధురాలు ఆత్మహత్యకు పాల్పడింది. అసలే కుటుంబ సరిగా చూడని పరిస్తుల్లో ఇబ్బందులు పడుతున్న ఆమె ఛైన్ స్నాచింగ్ కు గురై మనస్తాపంతో రెండ్రోజుల కిందట బాపులపాడు మండలం పెరికీడు వద్ద ఏలూరు కాల్వలో దూకిన ఈమె మృతదేహం ఏలూరు వద్ద మంగళవారం లభ్యమైంది. ఏలూరు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

Printed, Published and Owned by Bade Prabhakar, Printed at Mahitha Digital Thoughts, Published from Door No. 27-14-96/3 Hilton Towers, Next to Apsara Theatre, Governorpet, Vijayawada, Andhra Pradesh, Editor: Bade Prabhakar., cell No: 8333070907